# జర్నలిస్ట్ వార్త

RNI NO :Title-Code :-TELTEL02102

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

ప్రచురణ : హైదరాబాద్, శుక్రవారం 2-2 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 132 పేజీలు : 4 వెల : 5-00




5లో

పెళ్ళికి ఇప్పుడే తొందర లేదంటున్న తృప్తి డిమ్రి


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103




2లో

## రైల్వేజోన్‌కు స్థలం ఇవ్వకపోవడం అన్యాయం

- అందుకే రాష్ట్రానికి నష్టం జరిగిందన్న ఎంపి రఘురామ
- కేంద్రమంత్రి వ్యాఖ్యలేనిదర్శనమని వెల్లి
- షర్మిలకు భద్రత పెంచాలని డిమాండ్



2లో

## దశాబ్దం అయినా విభజన అంశాల పరిష్కారం కావా?

ప్రధాని మోడీకి వైఎస్ షర్మిల లేఖ



2లో

## 22 ఏళ్లకే నైనా జైస్వాల్ డాక్టరేట్

నన్నయ్య వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ ప్రదానం

# భారత్

## వచ్చే ఐదేళ్లలో





# అద్భుతమైన ప్రగతి

లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా
- వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం
- పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి
- పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు
- జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ
- ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన
- యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 జర్నలిస్ట్ వార్త**

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు.పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఎపికి మేలు

- ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కేంద్రం చలవే
- రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం అధ్వాన్నం
- బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి


వివరాలు 2లో




## ఎమ్మెల్యేలు ఎవరూ సిఎంను కలవకండి



అధికార పార్టీ ట్రాప్‌లో పడకండి

పనులకోసం నియోజకవర్గాల్లోనే వినతి పత్రాలు ఇవ్వండి

కాంగ్రెస్ కుమ్ములాటలతోనే పలచనవుతుంది

పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలకు కెసిఆర్ దిశానిర్దేశం


2లో


# సైబరాబాద్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం

ప్రారంభించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

**హైదరాబాద్,ఫిబ్రవరి1జర్నలిస్ట్ వార్త**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సైబరాబాద్ 6వ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2024 ఘనంగా ప్రారంభమైంది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., మరియు జోనల్ డీసీపీలు కలిసి బెలూన్లు, పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా సీపీ వివిధ జోన్ ల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారుల గౌరవ వందనాన్ని


- మిగతా 2లో పేజిలో






## నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

నేడు సిఎం రేవంత్ రాకతో భారీగా ఏర్పాట్లు

# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

(మొదటి పేజి తరువాయి)

...యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి.

ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు




### 22 ఏళ్లకే నైనా జైస్వాల్ డాక్టరేట్
### నన్నయ్య వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ ప్రదానం

అమరావతి,ఫిబ్రవరి1(ఆర్ఎన్ఎ): నైనా జైస్వాల్ 22 ఏళ్ల వయసులో డాక్టరేట్ అందుకున్న తొలి భారతీయురాలుగా పేరుగాంచింది. ఆదికవి నన్నయ్య వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ నైనా జైస్వాల్ కు డాక్టోరల్ సర్టిఫికేట్‌ను ప్రదానం చేశారు. ఈ సమయంలో, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధా మూర్తిని కూడా గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. డాక్టరల్ పరీక్ష ఫలితం 16 మార్చి 2023న ప్రకటించారు.దీని స్నాతకోత్సవ వేడుక 31 జనవరి 2న జరిగింది.

దీనికి ముందు నైనా జైస్వాల్ 8 ఏళ్ల వయసులో 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. 10 ఏళ్ల వయసులో 12వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆమె 13 సంవత్సరాల వయస్సులో జర్నలిజంలో పట్టభద్రురాలైంది. 15 సంవత్సరాల వయస్సులో పోస్ట్-గ్రాడ్యుయేషన్ చేసిన భారతదేశంలో మొదటి మహిళ. 16 ఏళ్ల వయసులో పీహెచ్‌డీలో చేరింది. ఆమె టేబుల్ టెన్నిస్‌లో నేషనల్ ఛాంపియన్ , సౌత్ ఆసియన్ ఛాంపియన్. ప్రస్తుతం ఆమె అంతర్జాతీయ క్రీడాకారిణి . గత నెలలో గోవాల్లో జరిగిన వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కంటెండర్స్ గేమ్‌లో పాల్గొంది.. దీనితో పాటు, ఆమె రెండు చేతులతో వ్రాస్తుంది, దీనిని సవ్యసాచి అని పిలుస్తాము. రెండు సెకన్లలో టైప్ చేస్తోంది , రామాయణం 108 మరియు గీతని కంఠస్థం చేసింది. ఆమె అంతర్జాతీయ ప్రేరణాత్మక వక్త కూడా. అమెరికా, దుబాయ్, ఒమన్, సింగపూర్ వంటి దేశాల్లో ఆమె స్ఫూర్తిదాయక ప్రసంగాలకు ప్రసిద్ధి చెందింది. నైనా జైస్వాల్ తన అమ్మ భాగ్య లక్ష్మి జైస్వాల్ తో కలిసి ఎల్ఎల్‌బి కూడా పూర్తి చేయడం జరిగింది.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఎపికి మేలు




విజయవాడ,ఫిబ్రవరి1 రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి వ్యాఖ్యానించారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం సహకారంతో జరుగుతున్నదేనని తేల్చిచెప్పారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... నెల రోజుల పాటు చేసిన పాదయాత్రలో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రం చేసిన పనులను ప్రజలకు వల్లూరు జయ ప్రకాష్ వివరించారని తెలిపారు.పదికోట్ల మందికి ఉచితంగా గ్యాస్ అందించిన ఘనత మోదీదేనని తెలిపారు. ఏపీలో ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందడం లేదన్నారు. ఏపీ అభివృద్ధికి బీజేపీ సహకరించడం లేదని అపవాదు వేస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో చేస్తున్న ఏ అభివృద్ధి కార్యక్రమంలోనైనా కేంద్ర సహకారం లేదని నిరూపించగలరా అని పురంధేశ్వరి సవాల్ విసిరారు. తల లేని మొండెంలా.. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేశారని ధ్వజమెత్తారు.అమరావతి రాజధానికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అమరావతే రాజధాని అనే విషయంలో బీజేపీ ఎప్పుడు వెనకడుగు వేయలేదని వివరించారు. పోలవరానికి ఇచ్చే ప్రతి పైసా కేంద్రం నుంచే వస్తుందన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర జాప్యం చేశారని మండిపడ్డారు. ప్రత్యేక హోదాను ఒక బూచిగా చూపిస్తున్నారని దుయ్యబట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నారా లేదా అని ప్రశ్నించారు. కేంద్రంలో అందిస్తున్న సుపరిపాలనే రాష్ట్రంలోనూ రావాల్సి ఉందన్నారు.

## దశాబ్దం అయినా విభజన అంశాల పరిష్కారం కావా?

### ప్రధాని మోడీకి వైఎస్ షర్మిల లేఖ

అమరావతి,ఫిబ్రవరి1 దశాబ్ధకాలంగా ఎపి పవిభజన హామీలు అమలు కావడం లేదనిప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లేఖ రాశారు. ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలు అమలు చేయలేదని అంశాల వారీగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న అపరిష్కృత వాగ్దానాలపై మీ దృష్టికి తీసుకువస్తున్నానంటూ లేఖలో పేర్కొన్నారు. విభజన జరిగిన ఒక దశాబ్దం తర్వాత కూడా ఏపీకి రాజధాని నగరం లేకుండా చేశారని లేఖలో తెలిపారు. ం

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, ఎన్నికల వాగ్దానాలను అమలు పరచలేదని వివరించారు.పదేళ్లు కావస్తున్నా నేటికీ ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. విభజన జరిగిన దశాబ్దం తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసపోయారనేది వాస్తవమని చెప్పారు. నేడు, రాష్ట్రం గందరగోళం, నిస్సహాయత స్థితిలో ఉందన్నారు. ప్రత్యేక హోదా ఇస్తానని ఆనాటి ప్రధాని చెప్పారని.. ఇందుకు ఒక స్పష్టమైన ఉదాహరణ ఉందన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా విస్మరించిందన్నారు. పర్యవసానంగా నేడు,

ంఖ పురోగతి, అభివృద్ధి లేకుండా పోయిందని వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రాజెక్టు జాతీయ హోదాను నీరుగార్చయని మండిపడ్డారు. పోలవరం రాష్ట్ర ప్రజల హక్కు అని... ఈ రోజు ప్రాజెక్ట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఈ అంశాలను 5.5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున తాము విజ్ఞప్తిని చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి ఈ వాగ్దానాలను నెరవేర్చాలని షర్మిల లేఖలో డిమాండ్ చేశారు.

# నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

ఆదిలాబాద్,ఫిబ్రవరి1 ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు.

నేతలు సైతం భక్తి శ్రద్దలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని, దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. కెసిఆర్ సిఎంగా ఉండగా నాగోబాను దర్శించుకోలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతున్నారు. రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళు లర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యాక.. అదే ఏడాది 9 ఆగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళిత-గిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు. ఆ సమయంలో మరోసారి నాగోబా కు మీరు రావాలని.. ముఖ్యమంత్రిహోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. ఆ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు ఆశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు ఆ కల నెరవేరడంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు.

# సైబరాబాద్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

... స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.ముందుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో పాల్గొంటున్న సిబ్బందిని అభినందించారు. పోలీసు సిబ్బంది అందరూ తప్పకుండా స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పాల్గొనాలని కోరారు. సీనియర్ ఆఫీసర్లు కూడా ఏదైన ఒక ఈవెంట్ లో పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేయాలని కోరారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. పోలీసులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడ తాయన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ వారి ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం ప్రతీ సంవత్సరం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీసు సిబ్బంది ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను తమ కుటుంబసభ్యులతో కలిసి వచ్చి వారి టీమ్ లను ఉత్సాహపరచాలన్నారు.



సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1బి,2నిట,3సట మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో వివిధ జోన్ల మరియు వింగ్స్ చెందిన పోలీసు క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారన్నారు. పోలీసులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. నిత్య జీవితంలోనూ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు. 1000 మందికి పైగా పోలీస్ సిబ్బంది ఈ ఈవెంట్స్ లో పాల్గొననున్నారు ఇందులో 150 మందికి పైగా విమెన్ స్టాఫ్ పాల్గొంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ తో పాటు సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ డాక్టర్ జి.వినీత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, ఎలెక్షన్ సెల్ డీసీపీ అశోక్, సైబర్ క్రైమ్స్ డీసీపీ కె. శిల్పవల్లి, ఎస్ఓటి డీసీపీ రషీద్, విమన్ / చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజనా కర్ణం, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఏడీసీపీ క్రైమ్స్ జి.నరసింహా రెడ్డి, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేజోన్‌కు స్థలం ఇవ్వకపోవడం అన్యాయం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 రైల్వేజోన్‌కు ఏపీ ప్రభుత్వం స్థలం ఇవ్వలేదని... కేంద్ర రైల్వే శాఖ మంత్రి అన్నారని.. సీఎం జగన్ స్థలం ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాన్ని అర్థం చేసుకోవాలని ఎంపీ రఘురామకృష్ణంరాజు సూచించారు. రైల్వే జోన్ కోసం కావాల్సిన 53 ఎకరాలు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. వేలకు వేల ఎకరాలు ప్రైవేట్ కంపెనీలకు విశాఖపట్నంలో స్థలాలు ఇస్తున్నారని.. మరీ రైల్వే జోన్‌కు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.రైల్వే జోన్ వస్తే ఉపాధి వస్తుందన్నారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు ప్రభుత్వం సెక్యూరిటీ తగ్గించడంపై ఎంపీ కనుమూరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఢిల్లీకి వస్తున్నారని.. ఏపీకి ప్రత్యేక హోదా కావాలని.. కేంద్రలోని పెద్దలను ఆమె అడుగుతారని తెలిసిందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని కలిసి షర్మిల సెక్యూరిటీ గురించి కూడా అడగాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న సెక్యూరిటీ తగ్గించారని.. ముందే షర్మిల భర్త అనిల్‌కు సెక్యూరిటీ తీసేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. తాను ముందు నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కలుస్తుందని చెబుతున్నానని ఎంపీ రఘురామ అన్నారు. కూటమి అభ్యర్థిగా రాబోయే ఎన్నికల్లో తాను నరసాపురం నుంచి బరిలో ఉంటానని ముందే చెప్పానన్నారు. ఈరోజు కూటమి తరపున 13మంది పేర్లను ప్రకటించినట్లు వార్తలు వచ్చాయని చెప్పారు. వైసీపీ వాళ్లు తనకు సీటు ఇవ్వరని అన్నారు. ఆ పార్టీ నేతలకు ఏం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదన్నారు. తనపై రాబోయే ఎన్నికల్లో బరిలో నిలబెట్టడానికి.. వైసీపీ రెండు రోజుల్లో అభ్యర్థిని వెతికి తెస్తుందని చెప్పారు. టీడీపీ, జనసేన, తనను అభిమానించే వారి బలంతో వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లి అద్భుతమైన విజయం సాధిస్తామని తెలిపారు. వైసీపీ తరపున ధర్మారెడ్డి ఎంపీగా పోటీ చేస్తారని తెలిసిందన్నారు. విద్యావంతుడు పోటీ చేయడం మంచిదేనని వివరించారు. అరకు మహిళ ఎంపీ మాధవికి ఇప్పుడు ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం బ్జడెట్ ప్రవేశపెట్టిందని.. తన నియోజకవర్గం పరిధిలో ఆక్వా పరిశ్రమ ఉందని.. అభివృద్ధిలో ఆక్వా ముందుకు వెళ్తుందని తెలిపారు. ఏపీలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం మారుతుందని.. ఆక్వా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే సీటు కావాలని అంటున్నారన్నారు. ఎంపీలుగా ఉంటే కూడా ఎన్నో చేయొచ్చని తెలిపారు. వైసీపీలో ఎంపీ సీట్లను ఎవరు వద్దని అనరని చెప్పారు. సీఎం జగన్ ఢిల్లీకి వస్తారని అంటున్నారు.. ఆయనకు ప్రధాని మోదీ, కేంద్ర అగ్ర నేతలు అపాయిట్మెంట్ ఇప్పుడు ఇవ్వడం కష్టమని చెప్పారు. తనపై ఉన్న కేసు ఈనెల5వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగబోతుందని ఎంపీ రఘురామ కృష్ణరాజు తెలిపారు.

## ఎమ్మెల్యేలు ఎవరూ సిఎంను కలవకండి



హైదరాబాద్,ఫిబ్రవరి1: రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశంచేశారు. అలాగే అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై సూచనలు చేశారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపామని ఈ సందర్భంగా కేసీఆర్ తెలిపారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని అన్నారు. బీఆర్ఎస్ రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందని పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరు అధైర్యపడొద్దు. అందరూ ధైర్యంగా ఉండండని అన్నారు. ప్రతిపక్షంలో ఉండటం తప్పేమీ కాదు. కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవరూ పడొద్దు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలి. మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిని కలిసినా మీ వ్యక్తిత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రజల సమక్షంలోనే మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వండి. మనకు తొందరలేదు కాంగ్రెస్‌కు తగిన సమయం ఇద్దాం. మనం పెద్దగా తిట్టాల్సిన అవసరం లేదు. వాళ్లను వాళ్లే తిట్టుకుంటారు.. వాళ్లే దిగిపోతారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం అంత సులువు కాదు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు సిద్ధం కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుంది. ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం కోల్పోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కు దక్కుతుందని ఎమ్మెల్యేలు, ఎంపీలకు కేసీఆర్ సూచించారు.

కృష్ణా నదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధికి ఇవ్వాలన్న కేంద్రం ప్రతిపాదనలపై కేసీఆర్.. ఎంపీలతో చర్చించారు. ఈ విషయంపై ఢిల్లీలో ఆందోళన చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపీలు ఆందోళన చేపట్టాలని కేసీఆర్ సూచించారు. అలాగే కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలిసి పార్టీ తరపున నిరసన తెలియజేసి, వినతి ఇవ్వాలని ఎంపీలకు చెప్పారు. రేపు(శుక్రవారం) పార్లమెంట్ సమావేశాల సమయంలో ఆందోళనకు ఎంపీలు సిద్ధం కావాలని కేసీఆర్ ఆదేశించారు.

# రాయపర్తి గ్రామం అభివృద్ధికి ఆదర్శం

- ఇంటింటా మొక్కల పెంపకం
- ఆహ్లాదకరమైన పల్లె ప్రకృతి వనం
- ప్రతీ గల్లీలో సిసి రోడ్లు




రాయపర్తి, పిబ్రవరి 1(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ఆదేశానుసారం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తిచేసి ఆదర్శ గ్రామంగా రాయపర్తి గ్రామాన్ని సర్పంచ్ గారే నర్సయ్య తీర్చిదిద్దారు. సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ, ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామ పంచాయితీ పరిధిలో సుమారు 1500 వందల కుటుంబాలు, 12000 మంది జనాభా కలిగి ఉన్నారు. గ్రామంలో మరుగు దొడ్లు 100 శాతం పూర్తి చేశారు. సుమారు 10 వేలకు పైగా మొక్కలు నాటారు. ఆహ్లాదకరమైన పల్లె ప్రకృతి వణం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి, ఇంటింటికి మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టి, గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దారు. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి అపరిశుభ్రతను నిర్మూలించారు. స్మశానవాటిక ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతి గల్లీలో సిసి రోడ్లు, మహిళలకు బతుకమ్మ మైదానం, సెంట్రల్ లైటింగ్, బస్ స్టాండ్ కాంప్లెక్స్ తో అభివృద్ధి గ్రామంగా నిలబెట్టారు. ఆ గ్రామానికి రాష్ట్ర, జిల్లాస్థాయి అవార్డులు లభించేందుకు తన వంతుగా కృషి చేశారు.

సర్పంచ్ గారే నర్సయ్య మాట్లాడుతూ..



ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయమై రాజీ పడలేదన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేసే అదృష్టం అందరికీ రాదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ, గ్రామ ప్రజలు మెచ్చిన విధంగా సేవలందించాలని మనస్ఫూర్తిగా పని చేసిన సంతృప్తి వారికి కలిగిందని చెప్పారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం పంపిణీ చేసిన సంక్షేమ పథకాల పంపిణీలో ఎలాంటి జాప్యం చేయలేదన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, అన్ని శాఖల అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో 5 సంవత్సరాలుగా పాలన సమయం సంతృప్తిగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. తన వెన్నంటి ఉంటూ ప్రతీ సందర్భంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఎన్నిక



రాయపర్తి, పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సీరెడ్డి అధ్యక్షతన గురువారం రాయపర్తి పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మైలారం గ్రామానికి చెందిన ఈదులకంటి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సందర్భంగా రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ, పార్టీనీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ కార్యకర్తలను ఐక్యం చేసుకొని, రాయపర్తి మండల పరిధిలో తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝూన్సీ రెడ్డి, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, హామ్య నాయక్, కుందూరు గోపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ఎనగందుల మురళి, ముద్రబోయిన వెంకన్న, కుంట రమేష్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కేంద్రంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

- న్యాయశాఖ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ సెక్రటరీ ఆర్. తిరుపతి ని గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన ప్రకారం వర్ధన్నపేట పూర్వం తాలూక, మండలంగా ఏర్పడి, నియోజకవర్గ కేంద్రంగా కొనసాగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్ధ పాలన వల్ల వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రానికి సబ్ కోర్టు అందని ద్రాక్షగా మారిందని వారికి వివరించారు. సబ్ కోర్టు నియోజక వర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వర్ధన్నపేటలో సబ్ కోర్టు మంజూరు కోసం త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి, సబ్ కోర్టు అమలయ్యేలా చేస్తామని న్యాయశాఖ సెక్రెటరీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట వర్ధన్నపేట జిల్లా నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ అడ్వకేట్ నిమ్మని శేఖర్ రావు, జిల్లా నాయకులు రుగ్వేద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంకెల గారడీతో ఎన్నికల బడ్జెట్

- కనికట్టు పదాలతో మభ్యపెట్టే ప్రయత్నం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు



వరంగల్, పిబ్రవరి1( జర్నలిస్ట్ వార్త): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రానున్న లోక్ సభ ఎన్నికల వేళ అంకెల గారడీతో ఎన్నికల బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కనికట్టు పదాలతో ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. ఎన్నికలలో ఓట్లు రాబట్టుకోవాలనే ప్రయత్నమే తప్ప కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో పేదలకు ఒరిగేదేమీ లేదని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతూ, పేదరికం లేని భారత్ నిర్మిస్తామని కేంద్రం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మోడీ చెపుతున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాలకే పరిమితమైందని తెలిపారు. పన్నులు చెల్లించే మద్యతరగతి వర్గాలకు బడ్జెట్ లో ఊరటను ఇవ్వలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను కేంద్రం మరోసారి విస్మరించి, తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రాజెక్టులకు నిధులను కేటాయించలేదని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని పేర్కొన్నారు.

## పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు దంపతుల



ములుగు, ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): మావోయిస్టు దంపతులు గురువారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. మావోయిస్టు పార్టీకి చెందిన నూప బీమా అలియాస్ సంజు మచ్చకి దుల్దో అలియాస్ సోనీ దంపతులు ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ సిద్దాంతాలు నచ్చక పోవడం పార్టీపై, ప్రజల్లో ఆదరణ సన్నగిల్లడం, ఆనారోగ్య సమస్యలతో కీలక నాయకులు లొంగిపోతున్నారని అన్నారు. లొంగిపోయిన బీమా సోనీ దంపతులకు ప్రభుత్వం నుంచి రివార్డులు, పునరావాసం అందిస్తామన్నారు.మావోయిస్టు పార్టీలోని వారు లొంగిపోతే ప్రభుత్వం నుంచి పునరావసం కల్పిస్తామని ములుగు జిల్లా ఎస్పీ సూచించారు.

## రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి బదిలీ



రామగుండం, ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరిని వుమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీగా బదిలీ చేశారు. ఆమె స్థానంలో తెలంగాణ మల్టీ జోనల్ 2 ఐజీపీగా పనిచేస్తున్న తరుణ్ జోషిని రామగుండం సీపీగా నియమించారు.ఈ మేరకు డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

## మేడారం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా..!

- నేటి నుంచి 29 వరకు పర్యావరణ రుసుము నిలిపివేత
- మంత్రి కొండా సురేఖ



తాడ్వాయి, పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర ముగిసే వరకు అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గురువారం అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపిన వివరాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. నేటి నుంచి 29 వరకు పర్యావరణ రుసుము వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటి వరకు అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణ, ప్లాస్లిక్ తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

## ద్రవ్యలోటు కట్టడిలో తగ్గేదేలే..!

4.5 శాతం లక్ష్యం బాటలో పురోగతి

రేటింగ్ ఏజెన్సీలూ... గుర్తించండి!




ప్రభుత్వ ఆదాయాలు-వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం-ద్రవ్యలోటు కట్టడిలో తన చిత్తశుద్ధిని కేంద్రం తాజా బడ్జెట్ ద్వారా ఉద్ఘాటించింది.ఏప్రిల్‌తో ప్రారంభమయ్యే 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 5.1 శాతానికి తగ్గుతుందని మధ్యంతర బడ్జెట్ అంచనావేసింది. 2025-26 నాటికి ఈ లోటును 4.5 శాతానికి తగ్గాలన్నది ప్రభుత్వ రోడ్‌మ్యాప్ అన్న సంగతి తెలిసిందే. గడచిన ఆర్థిక సంవత్సరం (2022-23) ద్రవ్యలోటు 6.4 శాతం.

మార్చితో ముగిసే ప్రస్తుత (2023-24) ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యాన్ని 5.9 శాతంగా గత ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన సమర్పించిన బడ్జెట్ నిర్దేశించుకుంది. అయితే ఇది 5.8 శాతానికే పరిమితమవుతుందని 2024-25 మధ్యంతర బడ్జెట్ పేర్కొంది. భారీ పన్ను ఆదాయాలు ద్రవ్యలోటు అంచనా సానుకూలంగా 5.9 శాతం నుంచి 5.8 శాతానికి తగ్గడానికి కారణంగా వివరించింది.
ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్రవ్యలోటు విలువలో రూ.17,34,773 కోట్లు ఉంటే, 2024-25 రూ.16,85,494 కోట్లకు తగ్గుతుందని మధ్యంతర బడ్జెట్ పేర్కొంది. ఇక స్థూల, నికర మార్కెట్ రుణాలు 2024-25లో వరుసగా రూ.14.13 లక్షల కోట్లు, రూ.11.75 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్ తెలిపింది. ఈ రెండు సంఖ్యలూ 2023-24తో పోల్చితే తక్కువే కావడం గమనార్హం. ప్రభుత్వం తక్కువ రుణాలను తీసుకోవడం వల్ల ప్రైవేట్ రంగానికి పెద్ద ఎత్తున రుణాల లభ్యత సులభతరం అవుతుందని ఆర్థికమంత్రి వ్యాఖ్యానించారు.
ద్రవ్యలోటును తగ్గించడానికి భారతదేశం నిర్దేశించిన లక్ష్యాలను మెరుగుపరిచిందనే సందేశాన్ని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు విస్తృత స్థాయిలో పరిగణనలోకి తీసుకోవాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బడ్జెట్ అనంతర సమావేశంలో అడిగిన ఒక ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ,'మేము ఇంతకుముందు ఇచ్చిన ద్రవ్యలోటు రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో, మెరుగుపరచడంలో ఎంతో పురోగతి సాధిస్తున్నాం. ఇది ప్రతి రేటింగ్ సంస్థకు సూటిగా పంపుతున్న ఒక స్పష్టమైన సందేశం. ఏజెన్సీలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి" అని అన్నారు.బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి భారీ డివిడెండ్లు, పన్ను సమీకరణలో మెరుగుదల ద్రవ్యలోటు కట్టడిలో లక్ష్య సాధనకు దోహదపడుతున్న అంశాలు. గ్లోబల్ రేటింగ్ దిగ్గజ సంస్థలు- ఫిచ్, ఎస్అండ్‌పీ, మూడీస్‌లు దేశానికి అతి దిగువస్థాయి ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ రేటింగ్‌ను ఇస్తున్నాయి.

# సంపాదకీయం

## బలిపశువుగా హేమంత్ సోరేన్ !

రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే..అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుం టున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఊహించినట్టుగానే బుధవారం ఇడి ఆరు గంటల పాటు సోరెన్‌ను విచారించిన అనంతరం అరెస్టు చేసింది. హేమంత్ సొరెన్‌ను తన నివాసంలోనే గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. నాటకీయంగా జరిగిన ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి హేమంత్ సోరెన్ రాజీనామా చేయక తప్పలేదు. హేమంత్ సోరెన్ వారసునిగా జెఎంఎంకు చెందిన మంత్రి చంపాయ్ సోరెన్‌ను లెజిస్లేచర్ పార్టీ ఎన్నుకుంది. హేమంత్ సోరేన్‌ను విచారించటం కోసం బుధవారం మధ్యాహ్నం రాంచీలోని హేమంత్ సొరెన్ అధికారిక నివాసానికి ఏడుగురు సభ్యుల ఈడీ బృందం చేరుకున్నది. అనంతరం ఈడీ అధికారులు ఆయనను విచారించటం ప్రారంభించారు. ఆరు గంటల సుదీర్ఘ విచారణానంతరం ఈడీ ఆయనను అదుపులోకి తీసుకున్నది. జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్‌ను రాంచీలోని ఆయన ఇంటిలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అధికారులు విచారిస్తున్న నేపథ్యంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఇడి అధికారులపై హేమంత్ కేసు వేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ధుర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఎలాంటి నోటీలు లేకుండానే, తాను లేని సమయంలో ఈడీ అధికారులు గత నెల 29న న్యూఢిల్లీలోని తన నివాసంలో ఉద్దేశపూర్వక సోదాలు నిర్వహించారని ఆరోపించారు. నాకు చెందిన నీలి రంగు కలర్ బీఎండబ్ల్యూ కార్‌ను సీజ్ చేశామనీ, పెద్ద మొత్తంలో అక్రమ నగదును స్వాధీనపర్చుకున్నామని అధికారులు తప్పుడు సమాచారాన్ని లీక్ చేశారని హేమంత్ వివరించారు. అయితే, వాటితో తనకు ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ఈడీ చర్య తనను బహిరంగ అవమానపర్చటమేనని ఆయన ఆరోపించారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను హేమంత్ పిర్యాదులో కోరారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. ఆయన తప్పుచేసివుంటే చర్యలు తీసుకోవాలి. అందరికీ ఒకే న్యాం ఉండాలి. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷-తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. హేమంత్ సొరెన్‌ను ఈడీ విచారిస్తున్న సమయంలో ఆయన ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. 144 సెక్షన్‌ను విధించారు. రాష్ట్ర రాజధాని రాంచీలోని పలు కీలక ప్రాంతాల్లో అధికారులు నిషేదాజ్ఞలు విధించారు.కేంద్రం ఆదేశాల మేరకు మా సీఎంను ఈడీ ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నదని హేమంత్ మద్దతుదారులు ఆరోపించారు. హేమంత్‌ను ఈడీ విచారిస్తున్న సందర్భంలో జేఎంఎం కార్యకర్తలు, మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళలకు దిగారు. ఈడీకి, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు.

# ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

**ప్రాంతీయ పార్టీల మెడకు బిగుస్తున్న ఉచ్చు**

**ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం**

**ఇదే జరిగితే బపలడేది కాంగ్రెస్ మాత్రమే**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కలో÷-పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ఈ క్రమంలో మరోమారు ఇడి ఆయనను విచారణల పేరుతో పిలుస్తూనే ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే




కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు.

లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బీజేపీ వ్యూహం ఏ విధంగా ఉంటుందన్నదే ముఖ్యం. తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే.

# ఎపిలో ఒంటరి పోరు దిశగా బిజెపి అడుగులు

**పొత్తులపై టిడిపి, జనసేనలతో కానరాని స్పష్టత**
**వచ్చే ఎన్నికల్లో బలంగా దూసుకు వస్తోన్న కాంగ్రెస్**

అమరావతి,ఫిబ్రవరి1 ఎపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బిజెపి ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకులు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్ధేశంతో బీజేపీ అధిష్టానం ఉండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు.

టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ స్థానాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటుకు ఆదేశాలు రావడం,

మరో పక్క జనసేన, టీడీపీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమవుతుండడంతో పొత్తు లేనట్టేనన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొత్తు ఉంటటుందని ఆశించిన బీజేపీలోని కొందరు ముఖ్య నేతలు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. పార్టీ అభ్యర్థులను కొద్దిరోజుల్లో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది.

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. బీజేపీ రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలన్న ఆలోచన వెనుక బలమైన కారణం ఉన్నట్టు చెబుతున్నారు. బలమైన అభ్యర్థులతో పోటీలోకి వెళితే క్షేత్రస్థాయిలో బలంపై ఒక అంచనాకు వచ్చి.. 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ ఎప్పుడూ లెక్క పెట్టుకోలేదు. ఇక్కడ ఏ పార్టీ గెలిచినా తమకే సహకారాన్ని అందించేందుకు ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంలో పొత్తుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్న భావనలో ఆ పార్టీ అగ్రనాయకత్వం ఉండడం వల్లే.. కలిసి పోటీ చేయడంపై అగ్రనాయకత్వం సానుకూలతను వ్యక్తం చేయడం లేదని ఆ పార్టీ ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న రాజకీయ సమీకరణాలు ప్రకారం పొత్తు లేనట్టే కనిపిస్తోంది.

# తరుణ్, పూరి జగన్నాథ్ శరీరాల్లో డ్రగ్స్ ఆనవాళ్లు లేవు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన టాలీవుడ్ డ్రగ్స్ కేసు కీలక మలుపు తిరిగింది. 2017లో నమోదైన కేసులను నాంపల్లి కోర్టు కొట్టివేసింది.

తెలుగు సినీ పరిశ్రమలో డ్రగ్స్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. మొత్తం 12 కేసులు నమోదు చేసిన సిట్ , ఎనిమిది కేసుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. వాటిలో ఆరు కేసులకు సంబంధించి సరైన ఆధారాలు లేకపోవడంతో కోర్టు కొట్టివేసింది. డ్రగ్స్ కేసులో పాటించాల్సిన ప్రొసీజర్ ఫాలో కాలేదని, ఆరు కేసుల్లో ఎలాంటి సాక్ష్యాలు, ఆధారాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది.



ఈ కేసులకు సంబంధించి నెలల తరబడి టాలీవుడ్ నటులను ఎక్సైజ్ అధికారులు విచారించారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నటీనటుల దగ్గర నుంచి గోళ్లు, వెంట్రుకల నమూనాలు తీసుకుని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. వాటిలో పూరి జగన్నాథ్, తరుణ్ శాంపిల్స్‌ను మాత్రమే పరిశీలించిన ఎఫ్ఎస్ఎల్.. వారి శరీరాల్లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లభించలేదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం 6 కేసులను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది

## మిషన్ టెక్.. ?లక్ష కోట్లతో వారికి 50 ఏళ్ల పాటు వడ్డీ లేని రుణాలు



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల ముందు లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి నిర్మలా సీతారామన్.. సాంకేతిక రంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు కార్పస్ నిధి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రక్షణ రంగంలో డీప్‌టెక్‌ను బలోపేతం చేసేందుకు కొత్త పథకాన్ని ప్రకటిస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువతకు ఇదో సువర్ణావకాశం అవుతుందని వెల్లడించారు.“అభివృద్ధికి ఆవిష్కరణలు పునాది. సాంకేతిక రంగంలో సరికొత్త ఆవిష్కరణలు, పరిశోధనల కోసం టెక్ కంపెనీలకు 50 ఏళ్ల పాటు వడ్డీ లేని రుణాలు అందిస్తాం. దీని కోసం రూ.లక్ష కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తాం. దీంతో ప్రైవేటు, అంకుర సంస్థలకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది” అని నిర్మలా సీతారామన్ తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్‌లో భాగంగా 1.4 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మరో 54 లక్షల మంది తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారన్నారు.మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ‘జై జవాన్, జై కిసాన్’ నినాదాన్ని చెబితే.. దానికి అటల్ బిహారీ వాజ్‌పేయీ ‘జై విజ్ఞాన్’ను జోడించారు. ప్రధాని మోదీ కొత్తగా వాటికి ‘జై అనుసంధాన్’ను కలిపారు


– నిర్మలా సీతారామన్

దేశీయ తయారీ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (%ూా×%) కింద వివిధ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం చేయూతనందిస్తోంది. ఇందులో భాగంగా ఫాక్స్‌కాన్, శాంసంగ్, పెగాట్రాన్, రైజింగ్ స్టార్, విస్ట్రోన్, లావా, మైక్రోమాక్స్, ఆప్టిమస్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. మరోవైపు సెమీ కండక్టర్, కృత్రిమ మేధ వంటి విభాగాల్లో పురోగతిని సాధించేందుకు ప్రపంచ దేశాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. సాంకేతిక పరిశోధనలు, ఆవిష్కరణల కోసం నిధి ఏర్పాటు చేస్తూ కేంద్రం ప్రకటన చేయడం.. పీఎల్ఐ పథకానికి మరింత ఊతాన్నిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా

భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని కలలో కూడా ఊహించలేదని మేడ్చల్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.ఆ షాక్ నుంచి తానింకా తేరుకో లేదన్నారు. గురువారం మీడి యాతో మాట్లాడుతూ



త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తానని చెప్పారు. అభివృద్ధి కోసం సీఎంను కలిస్తే తప్పేంటని ప్రశ్నించిన ఆయన... గతంలో ఇద్దరం తెదేపాలో కలసి పని చేశామని గుర్తు చేశారు. రాజకీయ చర్చకు తావు లేకుండా సీఎంను కలిసే ముందు మీడియాకు సమాచారం ఇస్తానని తెలిపారు. “మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాలని మా పార్టీ నేతలు అడిగారు. నా కుమారుడికి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరా” అని మల్లారెడ్డి చెప్పారు.

శుక్రవారం
2 ఫిబ్రవరి 2024
వార్త


# కామాక్షి అందాల ఆరబోత

సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక ప్లలెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపథ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసుకోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.



# విశ్వంభర కోసం చిరంజీవి కసరత్తు

చిరంజీవి తన తదుపరి సినిమా దర్శకుడు మల్లిడి వసిష్ఠతో 'విశ్వంభర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి ఒక చిన్న ప్రచార వీడియోని విడుదల చేస్తే అది ఎంత పెద్ద వైరల్ అయిందో కూడా తెలిసిన విషయమే. చిరంజీవి ఈ సినిమా కోసం కొన్ని రోజుల నుండి జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తున్నారు. అసలు ఈ వయస్సులో చిరంజీవి ఉత్సాహం, అతను కసరత్తులు చేస్తున్న తీరు చూస్తుంటే ఒక యువ నటుడులా కనపడుతున్నారు. అతను అంత చురుకుగా చేస్తున్న ఆ కసరత్తులు వీడియో ఇప్పుడు విడుదల చేశారు, ఇది సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇప్పుడొస్తున్న యువనటులకు చిరంజీవి ఈ వయసులో కూడా చేస్తున్న ఇటువంటి కసరత్తులు స్ఫూర్తినిస్తాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు.





# పెళ్ళికి ఇప్పుడే తొందర లేదంటున్న తృప్తి డిమ్రి

యానిమల్ సినిమాతో మంచి గుర్తింపుతో పాటు.. ముందుగా గుర్తొచ్చే పేరు త్రిప్తి డిమ్రి .అంతకుముందు ఓ డజన్ సినిమాలకు పైగా చేసిన ఆమెకు రాని గుర్తింపు ఈ ఒక్క చిత్రంతో రావడమేగాక ఓవర్‌నైట్ స్టార్ స్టేటస్ సంపాధించింది. ప్రపంచవ్యాప్తంగా మంచి ఫాలోయింగ్, గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం అ అమ్మడు పేరు వాడుకోకుండా ఏ మీడియా సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. ఏదో సందర్భంలో ఆమెకు సంబంధించిన ఏదో ఓ వార్త అయ్యేలా ఘనత దక్కించుకుంది. అయితే ఈ ఒక్క యానిమల్ సినిమాతో సాధించిన పేరుతో ఆఫర్లు త్రిప్తి డిమ్రి ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే తెలుగులో రెండు చిత్రాలకు సైన్ చేసినట్లు తెలుస్తోండగా నమరో నాలుగు బాలీవుడ్ చిగ్రాలను లైన్‌లో పెట్టినట్టు సమాచారం. అయితే ఈ ముద్దుగమ్మ త్వరలోనే పెళ్లి చేసుకోబోతుందనే వార్త నెట్టింట బాగా హల్‌చల్ చేస్తోంది. దే విషయమై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో త్రిప్తి డిమ్రి మాట్లాడుతూ పెళ్లికి సంబంధించి తన మనసులోని మాటను బయట పెట్టింది. ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకోవాలనే కోరిక లేదని, ప్రస్తుతానికి నా కేరీర్ పైనే దృష్టి పెట్టానని 2030 తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేసింది. అయితే నాకు కాబోయే భర్తకు చిల్లి గవ్వ ఉండకున్నా ఫర్వాలేదని మంచి మనసు ఉండి అవతలి వారిని అర్థం చేసుకునే గుణం ఉంటే చాలని తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.



# శర్వానంద్‌తో జతకట్టనున్న మాళవికా నాయర్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ 'మనమే'. వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాను శమంతకమణి, దేవదాస్ చిత్రాల ఫేమ్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా పూర్తి అవ్వకముందే మరో సినిమా సైన్ చేశాడు శర్వానంద్. లూజర్ తో మంచి పేరు తెచ్చుకున్న అభిలాష్ రెడ్డితో తన తదుపరి వెంచర్‌లో శర్వానంద్ నటించనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

ఈ మూవీలో హీరోయిన్‌గా టాలీవుడ్ నటి మహానటి ఫేమ్ మాళవిక నాయర్ ను తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మాళవిక నాయర్ ను మేకర్స్ సంప్రదించగా.. మాళవిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. యువి క్రియేషన్స్ ఈ ప్రాజెక్ట్ ను నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మరో పల్లెటూరి ప్రేమకథ. .రాధామాధవం !

టాలీవుడ్‌లో ప్లలెటూరు కథలు ఎప్పుడూ హిట్ ఫార్ములాయే.పల్లెటూరి నేపథ్యంలో వచ్చిన మెజారిటీ ప్రేమ కథలు విజయాలు సాధించాయి. ఆ జానర్ చిత్రాలకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ ఉంటుంది.

ఇప్పుడు కొత్తగా మరో ప్రేమకథా చిత్రం తెరకెక్కుతోంది. యువనటులు వినాయక్ దేశాయ్, అపర్ణా దేశాయ్ జంటగా రూపుదిద్దుకొంటున్న ప్రేమకథా చిత్రం 'రాధామాధవం' . ఈ సినిమాకు దాసరి ఇస్సా దర్శకత్వం వహిస్తుండగా.. గోనాల్ వెంకటేశ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ట్రైలర్ బాగుందని మంచి ప్లలెటూరి ప్రేమకథ చూడబోతున్నామని ఫీలింగ్ కలిగించిందని వెల్లడించారు. ఇక ఈ మూవీ మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు శ్రీకాంత్ చెప్పారు. ఈ మూవీ విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర యునిట్ వెల్లడించింది.

# విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

## నటి రష్మిక మందన్న అంతరంగం

రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మిక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది. ఈమధ్యనే రష్మిక నటించిన హిందీ సినిమా 'యానిమల్' చాలా పెద్ద విజయం సాధించి రష్మిక కి మంచి పేరు తీసుకు వచ్చింది. రణబీర్

